చిన్నారులకు వేసవి శిక్షణ శిబిరం

కాచిగూడ, మార్చి 23: వేసవిని పురస్కరించుకొని చిన్నారుల కోసం నృత్యం, లలిత సంగీతం, చిత్రలేఖనం తదితర అంశాలలో ఏప్రిల్ 28వ తేదీ నుంచి మే 28వ తేదీ వరకు బాలానంద సంఘంలో శిక్షణ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు బాలానందం సంఘం అధ్యక్షురాలు జె.వి. కామేశ్వరి తెలిపారు. ఆదివారం ఆమె మాట్లాడుతూ.. చిన్నారులు చదువుతోపాటు సంస్కృతిక రంగాలలో రాణించడానికి వేసేవి శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ శిక్షణ తరగతులు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. వివరాలకు 040-27561443 లో సంప్రదించాలని కోరారు.

రైతుల ఆత్మహత్యలను నివారించాలి

జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్

రవీంద్రభారతిలో, మార్చి 23: రాష్ట్రంలో ఆందోళన కలిగిస్తున్న రైతుల ఆత్మహత్యల నివారణకు ఉన్నతాధికారులతో కమిటీ వేసి నివారించాలని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో బీసీ పొలిటికల్ రైతు విభాగం కన్వీనర్‌గా మక్తల్ నియోజక వర్గానికి చెందిన మారమోని పాండురంగ యాదవ్‌ను రాచాల నియమించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులకు ప్రభుత్వం పంట బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని చెల్లించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఖరీఫ్‌లో రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలని కోరారు. నకిలీ విత్తనాలను తయారుచేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జేఏసీ నాయకులు గూడుషా, తిరుపతయ్య, శివన్న, నాగన్న, కుమ్మరి తిరుపతయ్య, వెంకటయ్య, రాజు, తిరుమలేశ్, శివ, వెంకటేశ్ పాల్గొన్నారు.

భాష పరిరక్షణకు కృషి చేయాలి

మామిడి హరికృష్ణను సన్మానించిన అతిథులు

రవీంద్రభారతి, మార్చి 23: మాతృభాష పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డీఆర్‌డీవో డైరెక్టర్ జనరల్ జైతీర్థ ఆర్ జోషి అన్నారు. తులునాడు సంస్కృతిక సంగ్ 30వ వార్షికోత్సవాల సందర్భంగా నాట్య కళాకారిని అమూల్య మంజా భరతనాట్య ప్రదర్శన రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జైతీరత్ ఆర్ జోషి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భాషను గౌరవించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తులునాడు ప్రజల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం సహకరించాలని కోరారు. భాషా సంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ , ఐపీఎస్ అధికారి రాజశేఖర్, కే బల్లాల్, హెచ్. శ్రీనివాస్, విశ్వనాథ్ ఆచార్య పాల్గొన్నారు.

అందరినీ కలుపుకొని పనిచేయండి

జైస్వాల్‌గార్డెన్ వెల్ఫేర్ అసోసియేషన్, మైసమ్మఆలయ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే వెంకటేశ్

● ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్ పేట, మార్చి 22: అందరినీ కలుపుకొని పనిచేసి అభివృద్ధిని సాధించాలని గోల్నాక డివిజన్ జైస్వాల్ గార్డెన్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీకి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సూచించారు. ఇటీవల కాలనీ అసోసియేషన్‌కు అలాగే మైసమ్మ దేవాలయానికి కాలనీవాసులు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై కమిటీ వారికి సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. కాలనీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. కాలనీలో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షుడు మధుసత్యంగౌడ్, ప్రధాన కార్యదర్శి స్వామిగౌడ్ కాలనీ పెద్దలు కాలనీలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న రోడ్లను నిర్మించాలని, పోలీస్ గస్తీ పెంచాలని, మైసమ్మ గుడి ముఖద్వారానికి సహకారం అందించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. అంతకుముందు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎం. మధు సత్యంగౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఎన్. స్వామిగౌడ్, చైర్మన్‌గా హెచ్. బి. వల్లబ్, ఉపాధ్యక్షుడిగా పి. కృష్ణ, కోశాధికారిగా రాములు యాదవ్, ముఖ్య సలహాదారులుగా బి. వినోద్ కుమార్, ఎ. లక్ష్మీపతి, కేశవరావు, కె. సత్యనారాయణ, జాయింట్ సెక్రెటరీలుగా ఏ సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఎం. ప్రవీణ్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా కే శ్రీనివాస్ గౌడ్, వీవీ రామచందర్, డి చెన్నయ్య గౌడ్ ప్రమాణస్వీకారం చేశారు.

ఆలయ కమిటీ సభ్యులు...

మైసమ్మ ఆలయ కమిటీ అధ్యక్షునిగా చెరుకు యాదవరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సీహెచ్ ఇంద్రసేన యాదవ్, చైర్మన్‌గా ఎన్. రమేశ్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా కే దిలీప్ గౌడ్, కోశాధికారిగా పంజాల వెంకటేశ్ గౌడ్, ముఖ్య సలహాదారులుగా జి. ప్రసన్నాంజనేయులు, జి. సురేందర్, ఏ. రామాగౌడ్, బి. మధుసూదనా చారి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పి శ్రీహరి చారి, సభ్యులుగా పి.రామస్వామి, కే ఈశ్వరయ్య, కె. అశోక్ కుమార్, టి. కృష్ణవేణిలు ప్రమాణస్వీకారం చేశారు

ఆసిఫ్‌నగర్‌లో ప్రపంచ నీటి దినోత్సవం

ఇంకుడు గుంతను నిర్మిస్తున్న కాలనీ వాసులు

మెహిదీపట్నం, మార్చి 23 : నాంపల్లి నియోజకవర్గం ఆసిఫ్‌నగర్ డివిజన్‌నోని దత్తాత్రేయనగర్ కాలనీలో యాక్షన్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి ప్రాధాన్యతను తెలియజేస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జలమండలి జనరల్ మేనేజర్ సాయిరెడ్డి విచ్చేసి మాట్లాడుతూ.. నీటి ప్రాముఖ్యతను, ఉపయోగించే విధానాన్ని ప్రజలకు వివరించారు.. యాక్షన్ రూరల్ డెవలప్‌మెంట్ సీఈఓ దొరబాబు నీటి ప్రాధాన్యత కార్యక్రమం. ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించాలని, నీటిని వృథా చెయ్యొద్దని అన్నారు. కాలనీ., సెక్రటరీ మహేశ్, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్‌రెడ్డి, యాక్షన్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ సీఈఓ దొరబాబు , కో ఆర్డినేటర్ ప్రభావతి, టీమ్ మెంబెర్స్, దత్తాత్రేయ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

నృత్య గురువులకు సత్కారం

భారతకళా ప్రపూర్ణ పద్మశ్రీ డాక్టర్ నటరాజ రామకృష్ణ జయంతి, స్వరనర్తన సంస్థ 10 వ వార్షికోత్సవం తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్ర, పేరిణి నృత్య కళలను విశ్వవ్యాప్తం చేసేలా కృషి చేస్తున్న గురువులు కళాకృష్ణ తదితరులను నిర్వహకులు సత్కరించారు. – తెలుగుయూనివర్సిటీ

రసరంజని నాటకోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

రసరంజని నాటకోత్సవాల ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న కార్యవర్గం

తెలుగుయూనివర్సిటీ, మార్చి 23 : రసంజని సాంస్కృతిక సంస్థ మూడు దశాబ్దాలకు పైగా నాటక కళారంగానికి విశేష సేవలంది స్తూ నాటక ప్రియులను రంజింపజేస్తుందని రసరంజని ఉపాధ్యక్షుడు డాక్టర్ డి. విజయభాస్కర్ అన్నారు. రసరంజని 32వ వార్షికోత్సవం సందర్భంగా రవీంద్రభారతిలో ఈ నెల 25నుంచి 27వరకు మూడు రోజుల పాటు జరగనున్న నాటకోత్సవాల పోస్టర్‌ను రెడ్‌హిల్స్‌లోని డాక్టర్ కె.వి. రమణాచారి క్యాంపు కార్యాలయంలో ఆదివారం రసరంజని కార్యవర్గ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ మాట్లాడుతూ రసరంజని గొప్ప సాంస్కృతిక క్షేత్రంగా నాటకరంగానికి అవిశ్రాంత సేవలు అందిస్తుందని అన్నారు. మూడు రోజుల పాటు జరగనున్న నాటకోత్సవాలకు ఉచిత ప్రవేశం కలదని కార్యదర్శి కేతినీడి నటరాజ్ వెల్లడించారు. ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న నాటకోత్సవాలలో 25 న మంగళవారం సాయంత్రం కోనేటి సుబ్బరాజు రచించి దర్శకత్వం వహించిన నర్తనశాల, 26న బుధవారం సాయంత్రం కొడాలి గోపాలరావు రచించిన చైర్మన్ నాటకం మోహన్ సేనాపతి రచించి దర్శకత్వంలో, పిన్నమనేని మృత్యుంజయరావు రచించిన ధర్మో రక్షతి నాటకానికి ఆర్.వాసు దర్శత్వంలో ప్రదర్శితమవుతాయన్నారు. రసరంజని యువ పురస్కారాన్ని అజయ్ మంకెనపల్లికి ప్రదానం చేయనున్నట్లు వెల్లడించారు. రసరంజని నాటకప్రియుల కోసం ప్రత్యేకంగా ఏడాదికి రూ. వెయ్యితో ఇద్దరికి ప్రవేశం కలిపించే మెంబర్ షిప్ డ్రైవ్‌ను చేపట్టామని, వివరాలకు 9849094765 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

వాటర్‌వర్క్స్‌లో స్పెషల్ ఆఫీసర్లను నియమించాలి

జి. లక్ష్మీనారాయణ

అబిడ్స్, మార్చి 23 : వాటర్‌వర్క్స్ డిపార్ట్ మెంటులో సీనియర్ ఆఫీసర్ల పదవులు ఖాళీగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటర్‌వర్క్స్ ఎన్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు జి. లక్ష్మీనారాయణ అన్నారు. గుడిమల్కాపూర్‌లో ఆయన మాట్లాడుతూ.. కొంత కాలంగా పలు డివిజన్లో సీనియర్ ఆఫీసర్లు లేకపోవడంతో ఒకే అధికారి పలు డివిజన్లో బాధ్యతలను నిర్వహించాల్సి వస్తోందని అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని అన్ని డివిజన్లకు స్పెషల్ ఆఫీసర్లను నియమించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టాలి

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ శాఖల అధికారులు పనులు చేపట్టాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ అన్నారు. ఆదివారం తెల్లవారుజామున జీహెచ్ఎంసీ, విద్యుత్ శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఆకస్మిక వర్షాలతో ప్రజలకు విద్యుత్ సమస్యలు కలుగుతున్నాయని, ఈ సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు వెంటనే పరిష్కరించేలా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే అన్నారు.

– మెహిదీపట్నం, మార్చి 23

గ్రామ గ్రామాన కురుమల సభ్యత్వాన్ని చేపడతాం

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం

అబిడ్స్, మార్చి 23: రాష్ట్ర వ్యాప్తంగా కురుమల సభ్యత్వ నమోదును చేపట్టి సంఘం ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం అన్నారు. ఆదివారం ముస్లిం జంగ్ పూల్ వంతెన వద్ద ఉన్న రాష్ట్ర కురుమ సంఘం భవనం కార్యాలయంలో జంట నగరాల కురుమ సంఘం నేతృత్వంలో కురుమల సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కురుమల సభ్యత నమోదు కార్యక్రమాన్ని చేపట్టి స్థానికంగా సంఘం ఎన్నికలు నిర్వహించి, అనంతరం జంట నగరాలు, రాష్ట్ర ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. కురుమల సభ్యత నమోదు పుస్తకాలను పదాధికారులు స్వీకరించి నమోదు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టి విజయవంతం చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు నారాయణ, నాయకులు కొలుపుల నరసింహ, చీర శ్రీకాంత్, కట్ట మల్లేశం, ఎక్కాల కన్నా, కొండల రాజు, నర్సవినోద్ కుమార్, బూరగడ్డ పుష్ప నగేశ్, తూముకుంట అరుణ్‌కుమార్, టీ బాలమణి, మిరియాల విజయ, శ్యామల, చిట్టెం శైలేందర్, చిగుమల రాఘవేందర్, చిట్టెం శ్యామ్ రావు, కాలే అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్..మత సామరస్యానికి దోహదం చేస్తాయి

ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. బాగ్ అంబర్‌పేట డివిజన్ అజీజియా మసీదు వద్ద ఆదివారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ బి. పద్మావెంకటరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

– అంబర్‌పేట, మార్చి 23

మతసామరస్యానికి ప్రతీకగా పండుగలను జరుపుకోవాలని గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ అన్నారు.. గోల్కొండ మోహల్లా గంజిలో బోనాల కులవృత్తుల సంఘం సలహాదారు బి. సాయిబాబాచారి, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌చారి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఏసీపీ సయ్యద్ ఫయాజ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోల్కొండలో పండుగలను ప్రజలు కలిసిమెలిసి జరుపుకోవడం అభినందనీయమని అన్నారు.

– మెహిదీపట్నం, మార్చి 23

టోలిచౌకిలో సెహరీ విందు

రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉన్న వారికి భోజన ఏర్పాట్లు సామూహికంగా నిర్వహించడం ఎంతో గొప్ప కార్యక్రమమని ఎంఐఎం పార్టీ కార్వాన్ నియోజక వర్గం యువ నాయకులు అబ్దుల్ సలాం ఖాలేది అన్నారు. టోలిచౌకిలో ఆదివారం తెల్లవారుజామున సెహరీ విందును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ సలాం ఖాలేదితో పాటు నాయకులు మహమ్మద్ హరున్ ఫర్హాన్, మాయారెడ్డి, జావేద్, కాలేద్, వాజీద్, షబ్బీర్ పాల్గొన్నారు.

– మెహిదీపట్నం, మార్చి 23

ఇంటర్ విద్యార్థిని అదృశ్యం

కాచిగూడ, మార్చి 23: పుస్తకాలు తీసుకువస్తానని వెళ్లిన ఇంటర్ విద్యార్థిని అదృశ్యమైన ఘటన కాచిగూడ పీఎస్ పరిధిలో జరిగింది. ఇన్స్పెక్టర్ టి.జ్యోత్స్న, ఎస్సై సుభాష్ తెలిపిన వివరాల ప్రకారం.. కాచిగూడలోని రహమత్ బాగ్ ప్రాంతానికి చెందిన వెంకటేశ్ కూతురు సద్దాం నికిత కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్నది. శనివారం ఉదయం ఇంటర్మీడియట్ పుస్తకాలు తీసుకువస్తానని తల్లికి చెప్పి వెళ్లిన నికిత తిరిగి ఇంటికి రాకపోవడంతో కలత చెందిన తండ్రి వెంకటేశ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుభాష్ తెలిపారు

వృద్ధుడు ఆత్మహత్య

కాచిగూడ, మార్చి 23: వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కాచిగూడ పరిధిలో జరిగింది. హెడ్ కానిస్టేబుల్ సుబ్బారావు వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వృద్ధుడు (60) ఆదివారం బుద్వేల్-ఉందానగర్ రైల్వే స్టేషన్ మధ్య రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా దావఖానకు తరలించారు.

సట్టా నిర్వాహకుడి అరెస్టు

కార్వాన్, మార్చి 23 : సట్టా జూదం నిర్వహిస్తున్న ఓ నిందితుడిని టప్పాచబుత్ర పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ రాములు తెలిపిన ప్రకారం.. కుమ్మర్‌వాడి బస్తీకి చెందిన సునీల్ సింగ్ తన ఇంట్లో సట్టా జూదం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో ఎస్.ఐ. స్రవంతి రెడ్డి తన సిబ్బందితో సదరు ఇంటి పై దాడి చేసి సునీల్ సింగ్‌తో పాటు అతని నుంచి రూ.8,600 నగదును, 4 సట్టా చిట్టీలను స్వాధీనం చేసుకున్నారు.

క్రికెట్ బెట్టింగ్..ముగ్గురిపై కేసు

కాచిగూడ, మార్చి 23: క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న ముగ్గురు యువకులపై కాచిగూడ పోలీసులు కేసు నమోదు చేశారు. అడ్మిన్ ఎస్ఐ డి.సుభాష్ వివరాల ప్రకారం.. శివం రోడ్డుకు చెందిన సాయికిరణ్‌గౌడ్, అంబర్‌పేట్‌కు చెందిన జి.రాహుల్, తిలక్ నగర్‌కు చెందిన మొహమ్మద్ మెహతాబ్ ఆన్‌లైన్‌లో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆదివారం రాత్రి తని ఖీ చేయగా బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు నిర్ధారణ అయింది. దీంతో ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

టీబీఆర్ ఐకాన్ అవార్డ్స్ 2025 బహూకరణ

వివిధ రంగాలలో కృషిచేసిన వారికి అవార్డులతో సత్కరిస్తున్న వక్తలు

రవీంద్రభారతి,మార్చి 23 : తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్(టీబీఆర్) సమత గోపాల కళ నిలయం సంయుక్త ఆధ్వర్యంలో వివిధ రంగాలలో కృషిచేసిన ప్రముఖులకు 'టీబీఆర్ ఐకాన్ అవార్డ్స్ 2025' బహూకరణ కార్యక్రమం నగరంలోని వీఆర్ బన్‌కూస్ట్‌హాల్‌లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా ప్రముఖ సినీనటుడు డా. పృథ్వీ రాజ్, ఎస్సీ డా. కొండ నరసింహారావు, జబర్దస్త్ ఫేమ్ రాకింగ్ రాకేశ్, సమతాగోపాల్‌యాదవ్, కామెడి కింగ్ డా. గురుస్వామి తదితరులు అతిథులుగా పాల్గొని విశేష సేవలందించిన వారికి 'టీబీఆర్ ఐకాన్ అవార్డ్స్ 2025' బహూకరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సమాజంలో వివిధ రంగాలలో కృషిచేసిన ప్రముఖలకు అవార్డులు బహూకరించడం ఎంతో అభినందనీయమన్నారు. అవార్డులు బహూకరించడం వల్ల వారు సమాజంలో మరింత సేవ చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ వ్యవస్థాపకుడు డా.చింతపట్ల వెంకటాచారి , డా.టీవి అశోక్‌కుమార్, డా.సంగిశెట్టి, రాయుడు చంద్ర, సిరిమువ్వ శ్రీనివాస్, చింతపట్ల సాయిబాబా, విష్ణుచారి తదితరులు పాల్గొన్నారు.

మహావీర్ దవాఖానలో అందుబాటులోకి కార్డియాలజీ సేవలు

మహావీర్ ఆస్పత్రిలో కార్డియాలజీ విభాగాన్ని ప్రారంభించిన వైద్యులు

తెలుగు యూనివర్సిటీ, మార్చి : మహావీర్ దవాఖానలో ఐదు కోట్ల రూ పాయలతో ఆధునీకరించిన కార్డియాక్ కేర్ విభాగాన్ని కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్, ఎండీ డాక్టర్ బి. భాస్కర్ రావు, హైదరాబాద్ సౌత్ ఈస్ట్ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ పాటిల్ కాంతిలాల్ సుభాష్ ఆదివారం ప్రారంభించారు. మాసబ్ ట్యాంక్ లోని మహావీర్ ఆసుపత్రి వెనుక భాగంలో కార్పొరేట్ ఆసుపత్రిని నిర్మించి సామాన్య ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా కృషి చేయడం అభినందనీయమన్నారు. 47 ఏండ్ల నాటి మల్టీ-స్పెషాలిటీ దవాఖాన 220 పడకలు కలిగి ఉండడం హర్షించదగిన విషయమన్నారు. ఆధునీకరించిన కార్డియాలజీ విభాగాం కిమ్స్ హాస్పిటల్ తో అనుసంధానంగా పని చేస్తుందని వెల్లడించారు. ఆసుపత్రి చైర్మన్ మహేంద్ర రాంకా, ట్రస్టీలు, స్టాండింగ్ కమిటీ సభ్యులు, సిబ్బంది ఆసుపత్రి చైర్మన్ మహేంద్ర రాంకా మాట్లాడుతూ.. కొత్తగా ఆధునీకరించబడిన కార్డియాలజీ విభాగంలో అత్యాధునిక పరికరాలు, డయాగ్నస్టిక్ గదులు, 2 D ఎకోకార్డియోగ్రఫీ, ఈసీజీ , ట్రెడ్‌మిల్ టెస్టింగ్ ఉన్నాయని అన్నారు. ఆధునికత కోసం ఖర్చు చేసిన రూ. 5 కోట్ల డబ్బును దాతలు విరాళంగా ఇచ్చారని పేర్కొన్నారు. పేద మధ్యతరగతి ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో ఆరోగ్య సంరక్షణ కోసం కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఆసుపత్రి వైస్ చైర్మన్ సునీల్ పహాడే మాట్లాడుతూ.. మౌలిక సదుపాయాల కల్పనకు, ఆసుపత్రి అభివృద్ధికి జైన సమాజం తోడ్పాటు లభిస్తుందని అన్నారు. భగవాన్ మహావీర్ మెమోరియల్ ట్రస్ట్‌కు ప్రస్తుతం 175 మంది ట్రస్టీలు ఉన్నారని ట్రస్టీ కోశాధికారి సునీల్ సాంచేటి, మేనేజింగ్ ట్రస్టీ శ్రీ పరేశ్ షాతెలిపారు. ఆధునీకరణకు సహకరించిన దాతలు గౌతమ్‌చంద్ డంగర్వాల్, మహేంద్ర కుమార్ రాంకా, మాయా దేవి జైన్, శాంతి భాయ్ షా, హనుమాన్మల్ నకత్ జైన్, ఎస్పీ జైన్, తేజ భన్సాల్, వీర్‌చంద్‌రాంకా, సునీల్‌కుమార్‌జైన్, రాజేశ్ పోకర్నా, సంజయ్, మనీశ్‌జైన్, మనోహర్‌లాల్‌కుశాల్ చంద్‌కకారియా, అనిల్ బోహ్రా, పుష్రాజ్ భండారి, కమల్ భండారీ ఉన్నారు.

పురస్కారాలు ప్రదానం

విజయమాధవి సేవా సాంస్కృంతిక అకాడమీ ఆధ్వర్యంలో ఉగాది, అంతర్జాతీయ మహిళా దినోత్సవాలను ఆదర్శ నగర్‌లో గల బిర్లా సైన్స్ సెంటర్‌లో ఆదివారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలకు పురస్కాలను ప్రదానం చేసి సత్కరించారు.

– తెలుగు యూనివర్సిటీ

భగత్ సింగ్‌కు ఘనంగా నివాళి

భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా రహీంపూరలోని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మంగళహాట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పరమేశ్వరి సింగ్ తదితరులు.

– అబిడ్స్, మార్చి 23)

జియాగూడ భీంనగర్ చౌరస్తాలోని భగత్ సింగ్ విగ్రహానికి ఐద్వా ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న జిల్లా కార్యదర్శి పి.శశికళ డి.లావణ్య, ఎం.లక్ష్మి, రాంబాయి, సురేశ్, ఎల్లమ్మ తదితరులు.

– జియాగూడ, మార్చి 23

గోల్కొండలోని పద్మానగర్ కాలనీలో సర్దార్ భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు జి.విఠల్, రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.శోభన్, బస్తీ అధ్యక్షుడు నర్సింహా చారి, బస్తీ నాయకులు నాయకులు పాల్గొన్నారు.

– మెహదీపట్నం, మార్చి 23

భగత్‌సింగ్..సుఖ్‌దేవ్ లకు నివాళి

జియాగూడ డివిజన్ పరిధిలో యువ మోర్చా అధ్యక్షతన తైలం సందీప్ సాగర్ ఆధ్వర్యంలో గోపి హోటల్ వద్ద భగత్ సింగ్,రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల చిత్రపటాలకు పులమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు ఎస్. జగదీశ్ యాదవ్ , దర్నల్లి నర్సింహ, రాజేందర్ డిగాన్, ప్రేమ్ కుమార్, తులసీదాస్, కిషన్ దామ, బాబు రావు, రమేశ్ చోల్లే , సత్యనారాయణ, సుభాష్ వాగ్మరే, వెంకటేష్ యాదవ్, భాస్కర్ , ప్రణయ్, శ్రవణ్, హరీశ్, రాహుల్ మహిళా నాయకులు పాల్గొన్నారు.

– జియాగూడ, మార్చి 23